నాణ్యమైన బియ్యాన్ని ప్రభుత్వానికి అందజేయాలి

రైస్‌మిల్లులో బియ్యాన్ని పరిశీలిస్తున్న సివిల్ సప్లయ్ డీటీ శివకుమార్

కరకగూడెం, ఫిబ్రవరి 4: రైతుల దగ్గర సేకరించిన బియ్యాన్ని నూర్పిడి చేసి నాణ్యతతో ప్రభుత్వానికి అందించాలని సివిల్ సప్లై డీటీ శివకుమార్ రైస్‌మిల్లు యజమానులకు సూచించారు. మండల కేంద్రంలోని నందీశ్వర, శ్రీ వెంకట కనకదుర్గ రైస్ మిల్లులను మంగళవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బియ్యం నాణ్యతను పరిశీలించి అనంతరం మాట్లాడారు. ప్రభుత్వం నిర్ణయించిన గడువులోగా నాణ్యతతో కూడిన బియ్యాన్ని సరఫరా చేయాలన్నారు. బియ్యం అందిచడంలో జాప్యం జరిగితే చర్యలు తప్పవని మిల్లర్లను హెచ్చరించారు. కార్యక్రమంలో రైస్‌మిల్లు యజమానులు పాల్గొన్నారు.

రేషన్ దుకాణాల్లో విస్తృత తనిఖీలు

మణుగూరు టౌన్, ఫిబ్రవరి 4: రేషన్ షాపుల్లో అవినీతి అక్రమాలు జరుగుతున్నాయని, లబ్ధిదారుల వద్ద నుంచి రేషన్‌షాపుల వారే బియ్యం కొనుగోలు చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో మణుగూరు మండలంలోని రేషన్ దుకాణాల్లో డీటీ శివకుమార్ మంగళవారం విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. రేషన్ బియ్యం పక్కదారి పడితే ఉపేక్షించేది లేదని డీలర్లను హెచ్చరించారు. స్టాక్ రిజిస్టర్లు, ఎంత మంది బియ్యం తీసుకున్నారు.. అనే వివరాలను పరిశీలించారు.

రెండో రోజు కొనసాగిన ముత్యాలమ్మ జాతర

ముత్యాలమ్మకు పూజలు చేస్తున్న రాష్ట్ర అటవీ కార్పొరేషన్ సంస్థ చైర్మన్ పొదెం వీరయ్య

దుమ్ముగూడెం, ఫిబ్రవరి 4: దుమ్ముగూడెం గ్రామంలో కొలువైన శ్రీముత్యాలమ్మ వారి జాతర మహోత్సవం మంగళవారం రెండవరోజుకు చేరింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి పసుపు, కుంకుమలతో పూజలు నిర్వహించి అభిషేకాలు చేశారు. జాతరలో భాగంగా మహిళలు బోనమెత్తుకుని వచ్చి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. రెండవరోజు ముత్యాలమ్మ అమ్మవారిని రాష్ట్ర అటవీకార్పొరేషన్ సంస్థ చైర్మన్ పొదెం వీరయ్య, అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయకమిటీ నిర్వాహకులు భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేశారు. కార్యక్రమానికి దుమ్ముగూడెం పరిసర ప్రాంతాలతో పాటు సరిహద్దు రాష్ట్రాల నుంచి భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చారు.

క్షయ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలి

వ్యాధులపై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ గోపీలాల్

టేకులపల్లి, ఫిబ్రవరి 4: క్షయ వ్యాధి వ్యాప్తి, వ్యాధి లక్షణాలు, నివారణ చర్యలపై అవగాహన వలన వ్యాధి వ్యాప్తిని తగ్గించవచ్చని పీహెచ్ డాక్టర్ గోపీలాల్ అన్నారు. మంగళవారం మండలంలోని గోలియా తండా, టేకులపల్లి పంచాయతీల పరిధిలో గ్రామాల 'నిక్షయ్ షివిర్' కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలకు డాక్టర్లు అవగాహన కల్పించారు. సులానగర్ పీహెచ్‌సీ డాక్టర్ దినేష్ ఆధ్వర్యంలో ఆశ కార్యకర్తలకు పలు అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ మహ్మద్ సుమయ, సిబ్బంది శంకర్, నాగుబండి వెంకటేశ్వర్లు, సులోచన, చంద్రకళ, గ్రామస్తులు పాల్గొన్నారు.

కరాటే విద్యార్థికి డీఎస్పీ అభినందన

విద్యార్థిని అభినందిస్తున్న డీఎస్పీ సతీష్‌కుమార్

పాల్వంచ, ఫిబ్రవరి 4 : ఖమ్మంలో ఇటీవల జరిగిన జాతీయస్థాయి కరాటే పోటీల్లో పాల్వంచ ఏఐఎం లీడ్ స్కూల్‌కు చెందిన ఎనిమిదో తరగతి విద్యార్థి షణ్ముక్ సాయి ప్రథమ బహుమతి సాధించాడు. ఈ సందర్భంగా పాల్వంచ డీఎస్పీ సతీష్‌కుమార్, సీఐ సతీష్ మంగళవారం ఆ విద్యార్థిని అభినందించారు. డీఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా ప్రాతినిధ్యం కనపర్చాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రెంటాల నాగభూషణం, ఎస్సై రాఘవయ్య, పాఠశాల ఏవో మోహన్‌రావు, పీఈటీ రాంకుమార్ పాల్గొన్నారు.

క్యాన్సర్‌పై విద్యార్థులకు అవగాహన

రామవరం : మాట్లాడుతున్న జీఎం శాలెంరాజు

పాల్వంచ : అవగాహన సదస్సులో పాల్గొన్న విద్యార్థినులు

పాల్వంచ/ పాల్వంచ రూరల్, ఫిబ్రవరి 4 : తెలంగాణ సాంఘిక సంక్షేమ డిగ్రీ బాలికల కళాశాలలో మంగళవారం క్యాన్సర్ అవగాహన సదస్సును నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్వంచ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అజిత్ ముషారఫ్ పాల్గొని విద్యార్థినులకు క్యాన్సర్‌లో రకాలు, వాటి లక్షణాలు, క్యాన్సర్‌ను ఏ విధంగా గుర్తించాలనే విషయాలను వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఝాన్సీరాణి, వైస్ ప్రిన్సిపాల్ జ్యోతిత, హెల్త్ సూపర్‌వైజర్ దైవవీనస్, హిమబిందు, శ్రీలక్ష్మి, వలంటీర్లు పాల్గొన్నారు. లక్ష్మీదేవిపల్లి(ఎస్) ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన అవగాహన కార్యక్రమంలో అధ్యాపకురాలు మాధవి, ప్రిన్సిపాల్ పద్మ, రమేష్, భాగ్య, శ్రీదేవి, విమల, దీపిక, హారిక రాజ్‌కుమార్, పర్వీన్ బేగం, రమేష్ పాల్గొన్నారు.

జీఎం కార్యాలయంలో..

రామవరం, ఫిబ్రవరి 4 : సింగరేణి కొత్తగూడెం ఏరియా జీఎం కార్యాలయంలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని నిర్వహించారు. జీఎం ఆధ్వర్యంలో సింగరేణి మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో రుద్రంపూర్ డిస్పెన్సరీ మెడికల్ ఆఫీసర్ పరశురాములు, మెయిన్ ఆస్పత్రి హెల్త్ ఆఫీసర్ లలిత క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కల్పించారు. మల్లికార్జున్‌రావు, రజాక్, కోటిరెడ్డి, సుమలత, శివకేశవరావు, యోహాన్, శ్రీరమేష్ పాల్గొన్నారు.

ఘనంగా ఎఫ్ఎల్ఎస్ బాలమేళా

బాలమేళాను ప్రారంభిస్తున్న హెచ్‌ఎం బెక్కంటి శ్రీనివాసరావు

దుమ్ముగూడెం, ఫిబ్రవరి 4: మండలంలోని సీతారాంపురం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో 24 పాఠశాలల విద్యార్థులతో కలిసి ఏర్పాటు చేసిన ఎఫ్ఎల్ఎస్ బాలమేళాను కాంప్లెక్స్ హెచ్‌ఎం బెక్కంటి శ్రీనివాసరావు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక స్థాయిలో తెలుగు, ఇంగ్లిష్, గణితంలో 1 నుంచి 5 తరగతుల విద్యార్థుల్లో తరగతి వారీగా కనీస అభ్యాసన సామర్థ్యాలను సాధించాలనే లక్ష్యంతో ఈ ప్రణాళిక మూడు నెలలుగా పాఠశాల స్థాయిలో అమలుచేశఋమన్నారు. కాంప్లెక్స్‌లో ఉత్తమ పాఠశాలగా ఎంపికైన పాఠశాలలను మండలస్థాయిలో ఎంఈవో ఆధ్వర్యంలో మండల ఉత్తమ పాఠశాలలను ఎంపిక చేసి జిల్లా స్థాయిలో నిర్వహించే బాలమేళాకు పంపిస్తామన్నారు. కార్యక్రమంలో కారంపొడి దశంబాబు, చిగురుమళ్ల శ్రీనివాస్, కిషన్, ఆశాలత, 24 పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భద్రాద్రి జిల్లాకు ఉత్తమ అవార్డు

ఉత్తమ అవార్డు అందుకుంటున్న జిల్లా ఉద్యానాధికారి జంగా కిశోర్

అశ్వారావుపేట, ఫిబ్రవరి 4: రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన 8వ గార్డెన్ ఫెస్టివల్ మరియు రెండో అర్బన్ ఫామింగ్ ఫెస్టివల్‌లో జిల్లా గార్డెన్ ఉత్తమ గార్డెన్‌గా ఎంపికైంది. కలెక్టర్ జితేష్ వి.పాటిల్ తరుపున ఉత్తమ అవార్డు, ట్రోఫీని జిల్లా ఉద్యానాధికారి జంగా కిశోర్ మంగళవారం హార్టికల్చర్ డైరెక్టర్ యాస్మిన్ బాషా నుంచి అందుకున్నారు. కలెక్టర్ పర్యవేక్షణలో ఉన్నత ప్రమాణాలతో జిల్లా గార్డెన్‌ను ఉద్యాన శాఖ నిర్వహించింది.

కార్మికులను వంచిస్తున్న కేంద్ర ప్రభుత్వం

అశ్వారావుపేట (ములకలపల్లి), ఫిబ్రవరి 4: కేంద్ర ప్రభుత్వం కార్మికులను వంచిస్తుందని వామపక్ష నాయకులు నరాటి ప్రసాద్, ఎండీ యూసఫ్, పోతుగంటి లక్ష్మణ్, ఊకంటి రవిలు ధ్వజమెత్తారు. ఈ మేరకు మంగళవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 10 ఏళ్ళ బీజేపీ ప్రభుత్వం రైతులు, కార్మికులను పూర్తిగా విస్మరించిందని మండిపడ్డారు. నల్ల చట్టాలకు వ్యతిరేకంగా ఈ నెల 5న చేపట్టే నిరసనకు అన్ని వర్గాల రైతులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో కొర్సా రామకృష్ణ, గౌరీ నాగేశ్వరరావు, నిమ్మల మధు, మాళోతు రవీందర్, హర్షద్, తదితరులు పాల్గొన్నారు.

'లక్ష డప్పుల' కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

చండ్రుగొండ, ఫిబ్రవరి 4: ఈ నెల 7న హైదరాబాద్‌లో మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో చేపట్టిన 'లక్ష డప్పుల మోత' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంఆర్‌పీఎస్ జిల్లా నాయకులు, మండల ఇన్‌చార్జి చాపలమడుగు వెంకటేశ్వర్లు పిలుపినిచ్చారు. మంగళవారం చండ్రుగొండలో ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ విజయవంతం కోసం డప్పులతో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. చాలపమడుగు రామరాజు, రాములు, నరేష్, ప్రసాద్, పిడమర్తి వెంకటేశ్వర్లు, చాపలమడుగు వెంకటేశ్వర్లు, కాంపాటి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇసుక నిల్వలు స్వాధీనం

అశ్వారావుపేట (ములకలపల్లి), ఫిబ్రవరి 4: అక్రమంగా నిల్వ చేసిన ఇసుక నిల్వలను రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. రెవెన్యూ అధికారులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. ములకలపల్లి మండలం ఆనందపురం గ్రామంలోని రిసార్ట్ వెనుక ఇసుక అక్రమ నిల్వలు ఉన్నట్లు సమాచారం మేరకు గిర్దావర్ భద్రు ఘటనా స్థలానికి చేరుకుని స్వాదీనం చేసుకున్నారు. లారీలో ఇసుకను రెవెన్యూ కార్యాలయానికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

అంబులెన్స్ తనిఖీ

ఇల్లెందు రూరల్, ఫిబ్రవరి 4: ఇల్లెందులోని 108,102, 1962 అంబులెన్స్‌లను ఉమ్మడి జిల్లా పోగ్రామ్ ఆఫీసర్ భూమా నాగేందర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మంగళవారం ప్రభుత్వ ఆసుపత్రిలోని అంబులెన్స్‌లోని రికార్డులు, ఎక్విప్‌మెంట్, మందులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. 108 అంబులెన్స్‌లో పనిచేస్తున్న పైలట్ దొనకొండ సంజీవ, కోటి , వేణుకుమార్‌కు స్టార్ పైలట్ అవార్డును అందజేశారు. కార్యక్రమంలో ఈఎంటీ పూర్ణచందర్, పైలట్ సంజీవ, వేణుకుమార్, సునీల్, కెప్టెన్ సాయి, పారావేట్ సమత తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి భారీ విరాళం

అశ్వాపురం, ఫిబ్రవరి 4: మండలంలోని మొండికుంట గ్రామంలో రామాలయ నిర్మాణానికి ప్రవాస భారతీయుడు కందిమళ్ల సత్యనారాయణరెడ్డి భారీ విరాళం ప్రకటించారు. రామాలయ మండప నిర్మాణానికి గతంలోనే రూ.10లక్షలు విరాళం ఇచ్చి దాతృత్వం చాటుకున్న ఆయన మంగళవారం ఆలయ కమిటీ నిర్వహించిన ప్రత్యేక సమావేశానికి కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు. ఆర్థిక ఇబ్బందులతో ఆలయ ప్రతిష్ఠాపన కొంత ఆలస్యం అవుతుందని తెలుసుకుని ప్రతిష్ఠాపన బాధ్యతను నిర్వహించే బాధ్యతను తీసుకున్నారు. ఐదు రోజుల పాటు జరిగే అన్ని కార్యక్రమాల నిర్వహణకు రూ.15 లక్షలు తానొక్కడే వెచ్చించేందుకు ముందుకొచ్చాడు.

మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్‌కు సన్మానం

కొత్తగూడెం అర్బన్, ఫిబ్రవరి 4 : కొత్తగూడెం మున్సిపల్ వైస్ చైర్మన్‌గా మసీదు కమిటీ అభివృద్ధి కోసం కృషిచేసిన వేల్పుల దామోదర్ యాదవ్‌ను ముస్లిం మైనార్టీలు మంగళవారం సన్మానించారు. బూడిదగడ్డ మసీద్ సదర్ కమిటీ ఆధ్వర్యంలో శాలువా కప్పి సత్కరించారు. జమీరుద్దీన్, సర్వర్, జహంగీర్, మొయినుద్దీన్, జమీర్ అహ్మద్, షపియుద్దీన్, బషీర్, ఖాజా, రఫీ, అజీజ్, రహీం, ఉమర్, యాకూబ్ పాల్గొన్నారు.

భద్రాద్రి రామయ్యకు నిత్యకల్యాణం

నిత్యకల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

భద్రాచలం, ఫిబ్రవరి 4: భద్రాచలం శ్రీసీతారామచంద్ర స్వామి దేవస్థానంలో మంగళవారం సీతారాములకు అర్చకులు నిత్యకల్యాణం నిర్వహించారు. తెల్లవారు జామున స్వామివారికి సుప్రభాతసేవ, ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర నిత్యపూజలు జరిపారు. గాలిగోపురానికి అభిముఖంగా ఉన్న ఆంజనేయస్వామికి ఉదయం పంచామృతాభిషేకం చేసి తమలపాకులు, సింధూరంతో పూజలు చేశారు. అనంతరం స్వామి వారి నిత్యకల్యాణ మూర్తులను బేడా మండపానికి తీసుకువచ్చి నిత్యకల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న దంపతులకు ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.

రామాలయంలో రథసప్తమి వేడుకలు

స్వర్ణ సూర్య, స్వర్ణచంద్రప్రభ వాహనాలపై ఊరేగుతున్న స్వామివారు

భద్రాచలం, ఫిబ్రవరి 4: భద్రాచలం శ్రీసీతారామచంద్ర స్వామి ఆలయంలో రథసప్తమి వేడుకలు మంగళవారం వైభవంగా జరిగాయి. ఉదయం సుప్రభాత సేవ, తిరువారాధన, సేవాకాలం అనంతరం సీతాలక్ష్మణ సమేత శ్రీరామచంద్రస్వామిని చిత్రకూట మండపానికి తీసుకువచ్చి స్వర్ణ సూర్యప్రభ వాహనంపై వేంచేశారు. అనంతరం స్వర్ణ సూర్యప్రభ వాహనంపై ఉన్న స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు, వేదపండితులు ఆదిత్య హృదయం శ్లోకాలను పారాయణం చేశారు. అనంతరం స్వర్ణ సూర్యప్రభ వాహనంపై తిరువీధుల్లో విహరిస్తున్న శ్రీరామచంద్రస్వామి వారికి భక్తులు దీపధూప నైవేద్యాలు సమర్పించారు. సాయంత్రం స్వర్ణ చంద్రప్రభ వాహనంపై తిరువీధుల్లో విహరించారు.

అశ్వారావుపేట, ఫిబ్రవరి 4: రథ సప్తమి పురస్కరించుకుని మహిళలు ఆదిత్యునికి ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం జిల్లేడు పత్రాలతో స్నానాలు చేశారు. సూర్య కిరణాలు ప్రసవించే ప్రదేశంలో ముగ్గులు వేశారు. పరమాన్నం వండి నైవేద్యంగా సమర్పించారు. సంపూర్ణ ప్రసాదించమని సూర్య భగవానుడిని వేడుకున్నారు.

రామాలయ వార్షికోత్సవ వేడుకల్లో మెచ్చా పూజలు

వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మెచ్చా

దమ్మపేట, ఫిబ్రవరి 4: మండల పరిధిలోని చిల్లగుంపు రామాలయం మూడవ వార్షికోత్సవాన్ని ఆలయ కమిటీ మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవానికి మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు హాజరై పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు, సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

సామర్థ్యాల పెంపునకు మేళా దోహదం

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎంఈవో

అశ్వారావుపేట, ఫిబ్రవరి 4: విద్యార్థుల్లో సామర్థ్యాలను పెంపొందించుకోవడానికి మేళా కార్యక్రమాలు దోహదపడతాయని ఎంఈవో ప్రసాదరావు అన్నారు. అశ్వారావుపేట స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో బాలమేళా–2025ను మంగళవారం ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. ఈ నెల 11వ తేదీన అన్ని స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోనూ బాలమేళా ప్రొగ్రామ్ నిర్వహించాలని సూచించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. సీఆర్‌పీ ప్రభాకరాచార్యులు, హెచ్‌ఎం పి.హరిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

INDUSIND BANK LTD.
COMMERCIAL VECHILE FOR SALE
1).TS28T1054 ASHOK LEYLAND
DOST RLS BS6 -2024
Cell:9963659398
H.No. 6-8-100, 2nd Floor, KNR Mansion, Ganesh Basthi, Kothagudem, Bhadradri Kothagudem Dist.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

మిర్చికి రూ.25 వేలు మద్దతు ధర కల్పించాలి

జూలూరుపాడు, ఏప్రిల్ 4 : ప్రభుత్వం తక్షణమే రైతులు పండించిన మిర్చి పంటకు రూ.25 వేల మద్దతు ధర ఇవ్వాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు చంద్ర నరేంద్రకుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం పాపకొల్లులో యాసా రోశయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గడిచిన రెండేళ్లుగా చీడపీడలతో దెబ్బతిన్న మిర్చి రైతులు ఈ ఏడాది మిర్చి ధరలు దారుణంగా పడిపోవడంతో దిక్కుతోచని పరిస్థితుల్లోకి నెట్టివేయబడ్డారని అన్నారు. పాతాళానికి పడిపోయిన మిర్చి ధరతో రైతులకు ఆత్మహత్యలే శరణ్యమన్నారు. సమావేశంలో సుధాకర్, శ్రీనివాసరావు, కొట్టి నరసింహారావు, బ్రహ్మారావు, సతీష్, వేణు, కిరణ్ పాల్గొన్నారు.

ట్రేడ్ యూనియన్ సభను విజయవంతం చేయాలి

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య

కొత్తగూడెం అర్బన్, ఫిబ్రవరి 4 : ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టీయూసీఐ జిల్లా మహాసభల విజయవంతం కోసం ఆహ్వాన సంఘాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని టీయూసీఐ జిల్లా కోశాధికారి సతీశ్ తెలిపారు. మంగళవారం సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆహ్వాన సంఘం గౌరవ అధ్యక్షుడిగా ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, అధ్యక్షుడిగా గడిపల్లి కృష్ణప్రసాద్‌ను ఎన్నుకున్నారు. ఈ నెల 16న టీయూసీఐ జిల్లా మహాసభలను నిర్వహించనున్నట్లు తెలిపారు. యాకూబ్ షావలి, గోనెల రమణ, రాము, ధర్మ, పిల్లి ఆనంద్, వెంకన్న, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నీలి ప్రకాశ్ అభినందనీయుడు

మాట్లాడుతున్న వక్తలు

చర్ల, ఫిబ్రవరి 4: 'మీకోసం మేమున్నాం' సేవా సంస్థను స్థాపించి నిరంతరం సేవలందిస్తున్న మీకోసం మేమున్నాం చైర్మన్ డాక్టర్ నీలి ప్రకాశ్ అభినందనీయుడని పలువురు వక్తలు అన్నారు. మంగళవారం స్థానిక శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నీలి ప్రకాశ్‌కు ఇటీవల గుడ్ సమరిటన్ థియోలాజికల్ సెమినరీ ఇంక్ యూనివర్శిటీ డాక్టరేట్ ప్రదానం చేసి సత్కరించింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. సేవాదర్పణ్, ఉత్తమసేవా నంది అవార్డులను అందుకున్న నీలిప్రకాశ్ చర్ల ప్రాంతానికి చెందిన వారు కావడం ప్రతి ఒక్కరికి గర్వకారణం. సుదర్శన్‌ను రాష్ట్రప్రభుత్వం భద్రాచలం శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ ట్రస్టుబోర్డు చైర్మన్‌గా నియమించింది.

త్రిష ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

కేక్ కట్‌చేస్తున్న సీపీఐ నాయకులు

భద్రాచలం, ఫిబ్రవరి 4: భద్రాచలం ముద్దుబిడ్డ, ప్రపంచ అండర్–19 మహిళా క్రికెట్ కప్ విజేత గొంగడి త్రిష మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించి జాతీయ మహిళా ప్రధాన జట్టుకు ప్రాతినిధ్యం వహించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రావులపల్లి రవికుమార్ ఆకాంక్షించారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో నాయకులు కంబంమెట్టు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన అభినందన సభ ఆయన మాట్లాడారు. భద్రాచలం పట్టణంలో పుట్టి పెరిగి తండ్రి రాంరెడ్డి అడుగుజాడల్లో క్రికెట్ ఓనమాలు నేర్చుకుని జాతీయస్థాయికి త్రిష ఎదగడం భద్రాచలానికే కాకుండా తెలంగాణకే గర్వకారణంగా నిలిచిందన్నారు. అనంతరం కేక్‌ను కట్‌చేశారు. కార్యక్రమంలో నాయకులు మారెడ్డి శివాజీ, శోభన్, సాయి, మహేశ్, త్రిమూర్తులు, కొండబాబు, గంగాధర్, సాయిరాం, విజయ్‌కుమార్, మహేశ్, కృష్ణ పాల్గొన్నారు.

గుండెపోటుతో ప్రభుత్వ ఉద్యోగి మృతి

దమ్మపేట, ఫిబ్రవరి 4: దమ్మపేట ఐసీడీఎస్ ప్రాజెక్టులో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న యాకూబ్ పాషా(48) మంగళవారం గుండెపోటుతో మృతిచెందారు. యాకూబ్‌పాషా గతంలో కల్లూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేసి దమ్మపేట మండలంలో తాజాగా విధులు నిర్వహిస్తున్నారు. గుండెపోటుతో మృతిచెందడంతో ఐసీడీఎస్ ఉద్యోగులు ఆయన పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

పేదల పెన్నిధి కాసాని ఐలయ్య

ఇల్లెందు, ఫిబ్రవరి 4: పేదల పెన్నిది కాసాని ఐలయ్య అని సీపీఎం పార్టీ రాష్ట్ర నేత ఏజే రమేష్ అన్నారు. మంగళవారం స్థానిక ఏలూరి భవన్‌లో మునిగంటి లక్ష్మీ అధ్యక్షతన జరిగిన కాసాని ఐలయ్య సంతాప సభలో ఆయన మాట్లాడారు. పేదల పక్షాన అనేక పోరాటాలు చేసిన గొప్ప నాయకుడు అని కొనియాడారు.

11 నుంచి సమ్మక్క సారలమ్మ సుంకు జాతర

మణుగూరు టౌన్, ఫిబ్రవరి 4: మణుగూరు మండలంలోని తోగ్గూడెం గ్రామంలో ఉన్న గిరిజనుల ఆరాధ్య దైవం సమ్మక్క సారలమ్మ సుంకు జాతరను నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు మంగళవారం తెలిపారు. ఈ నెల 11 నుంచి 15వ తేదీ వరకు జరుగనున్న జాతరలో పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

మానుగుట్టలో వైద్య శిబిరం

పర్ణశాల, ఫిబ్రవరి 4: దుమ్ముగూడెం మండలంలోని మానుగుట్ట గ్రామంలో యూనిట్ 141 బెటాలియన్ సీఆర్‌పీఎఫ్ కమాండెంట్ రితీశ్‌కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు. బెటాలియన్ సీఆర్‌పీఎఫ్ అధికారులు మానుగుట్ట ప్రాంతాన్ని దత్తత తీసుకున్నారు. శిబిరంలో రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు.

మధ్యాహ్న భోజన కార్మికుల కొత్త కమిటీ

జూలూరుపాడు, ఏప్రిల్ 4: మధ్యాహ్న భోజన కార్మికుల మండల మహాసభ మండల కేంద్రంలో మంగళవారం జరిగింది. గుండెపుడి గ్రామానికి చెందిన బత్తుల ఇందిరను కార్యదర్శిగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా ముదిగొండ లక్ష్మితోపాటు 15 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

గంజాయి కేసులో ముగ్గురికి జైలుశిక్ష

కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 4: గంజాయి కేసులో ముగ్గురు వ్యక్తులకు పది సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధిస్తూ కొత్తగూడెం ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ జడ్జి పాటిల్ వసంత్ మంగళవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలిలా ఉన్నాయి.. టేకులపల్లి సబ్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్ 2019 నవంబర్ 11న టేకులపల్లి సెంటర్‌లో వాహనాల తనిఖీ చేస్తుండగా మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలానికి చెందిన భూక్యా రాము, బోడా సుమన్, నల్గొండ జిల్లా నార్కెట్‌పల్లి పల్లిపాడుకు చెందిన బొంతు శంకరయ్య వద్ద గంజాయి లభించింది. పసుపురంగు టీఆర్ నంబర్ గల ఆటోను టేకులపల్లి బోడుకు వెళ్లే సెంటర్‌లో ఆపి పరిశీలించగా 31కిలోల 165 గ్రాముల గంజాయి పట్టుబడింది. వీటి విలువ రూ.4,67,470 ఉంటుంది. దీంతో నిందితులపై టేకులపల్లి పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. దర్యాప్తు అనంతరం అప్పటి సీఐ రాజు కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. కోర్టులో ఐదుగురు సాక్షుల విచారణ అనంతరం ముగ్గురిపై నేరం రుజువు కాగా ఒక్కొక్కరికి పది సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ స్పెషల్ అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పీవీడీ లక్ష్మి, ప్రాసిక్యూషన్ స్పెషల్ ఆఫీసర్ ప్రవీణ్‌కుమార్, కోర్టు లైజన్ ఆఫీసర్ అబ్దుల్ ఘని, పీసీ పులి రమేష్ సహకరించారు.

తాగునీటి కోసం ప్రజల ఇబ్బందులు

కరకగూడెం, ఫిబ్రవరి 4: మండల కేంద్రంలో మిషన్ భగిరథ తాగునీరు ఐదు రోజులుగా రాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మంగళవారం రాత్రి ప్రజలు బిందెలతో రోడ్లపైకి వచ్చారు. ప్రజాప్రతినిధులు, అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా ఎవరూ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తాగునీటి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఇదే విషయమై కరకగూడెం పంచాయతీ కార్యదర్శి మారుతిని వివరణ కోరగా మిషన్ భగిరథ పైపులు పినపాక మండలంలో పగిలిపోవడంతో సమస్య తలెత్తిందని నేడు(బుధవారం) పైప్‌లైన్‌లకు మరమ్మతులు చేపట్టి తాగునీరు అందిస్తామని తెలిపారు.

డైరీ ఆవిష్కరణ

ఇల్లెందు రూరల్, ఫిబ్రవరి 4: తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల ఫోరం జిల్లా డైరీని ఎంపీడీవో ధన్‌సింగ్ మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఎంపీవో చిరంజీవి, ఈసీ శంకర్, టీపీఎస్‌డీఎఫ్ జిల్లా జాయింట్ సెక్రటరీ అజహర్, కృష్ణచైతన్య, కిరణ్, శివ, మౌనిక, ఉమ, కిరణ్మయి, రాధికా పాల్గొన్నారు.

తప్పుల తడకలుగా కులగణన

రామవరం, ఫిబ్రవరి 4 : కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన కులగణన తప్పుడు తడకలుగా ఉందని తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కూసన వీరభద్రం మంగళవారం ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ చేసిన ఈ సర్వేను తగలబెట్టమని కాంగ్రెస్ ఎమ్మెల్సీ నాయకులే అంటున్నారని అన్నారు.